సాక్షి

శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు

శుక్రవారం । 22 । మార్చి । 2024



సోమశిలలో 11.42 టీఎంసీలు

సోమశిల: సోమశిల జలాశయంలో గురువారం సాయంత్రానికి 11.42 టీఎంసీల నీరు నిల్వ ఉంది. వివిధ కాలువలకు 1900 క్యూసెక్కులను విడుదల చేస్తున్నారు.




బంగారం ధరలు

24 క్యారెట్లు (10 గ్రాములు)	రూ.68,900
22 క్యారెట్ల ఆర్నమెంట్ (గ్రా)	రూ.6,188
మూడు శాతం జీఎస్టీతో	రూ.6,374
నవర (8 గ్రాములు)	రూ.50,992

వాతావరణం

గరిష్టం/కనిష్టం 34.0 /27.2

గాలిలో తేమ 66 శాతంగా గురువారం నమోదైంది. ఉష్ణోగ్రతలు శుక్రవారం సాధారణంగా ఉంటాయని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.



న్యూస్‌రీల్

సంగం బ్యారేజీ పరిశీలన



పరిశీలిస్తున్న సంజనా సిన్హా

సంగం: సంగం బ్యారేజీని ట్రెయినీ కలెక్టర్ సంజనా సిన్హా గురువారం సందర్శించారు. బ్యారేజీ స్థితిగతులపై ఇరిగేషన్ ఎస్ఈ కృష్ణమోహన్‌ను అడిగి తెలుసుకున్నారు. బ్రిటిష్ హయాంలో నిర్మించిన పెన్నా ఆనకట్ట వివరాలు, సాగునీటి విడుదల తదితర అంశాలను ఆరాతీశారు.

రాజరాజేశ్వరీదేవి ఆలయ హుండీ కానుకల లెక్కింపు



నెల్లూరు(బృందావనం): నగరంలోని రాజరాజేశ్వరీదేవి ఆలయంలో హుండీ కానుకలు లెక్కింపును గురువారం నిర్వహించారు. గతేడాది అక్టోబర్ 25 నుంచి మార్చి 21 వరకు భక్తులు హుండీలో సమర్పించిన కానుకలను లెక్కించగా, రూ.36,84,254 ఆదాయం లభించిందని ఆలయ ఈఓ వెంకటసుబ్బయ్య తెలిపారు. అన్నదాన హుండీలో సమర్పించిన కానుకలను లెక్కించగా రూ.2,55,607 ఆదాయం వచ్చిందని వివరించారు. అమెరికా డాలర్ ఒకటి, కెనడా డాలర్లు 20, సింగపూర్ డాలర్లు పదింటిని భక్తులు కానుకగా సమర్పించారని తెలిపారు. దేవదాయ శాఖ జిల్లా అధికారి శ్రీనివాసరావు, చెంగాళమ్మ పరమేశ్వరి దేవస్థాన ఈఓ వెంకటేశ్వర్లు, నెల్లూరు, కోవూరు ఇన్‌స్పెక్టర్లు సుధీర్, చైతన్య, ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త రత్నం జయరామ్, ఆలయ ప్రధానార్చకుడు సూరావఝుల రఘురామ్మూర్తి, యూనియన్ బ్యాంక్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పర్యవేక్షించారు.

అడవులను సంరక్షించుకోవాలి

• పోర్టు సీఓఓ రాజన్‌బాబు



మొక్కలు నాటుతున్న రాజన్‌బాబు

ముత్తుకూరు : పర్యావరణ సమతుల్యత కోసం అడవులను సంరక్షించుకోవాలని అదానీ కృష్ణపట్నం పోర్టు సీఓఓ రాజన్‌బాబు పేర్కొన్నారు. అంతర్జాతీయ అడవుల దినోత్సవాన్ని పురస్కరించుకొని పోర్టులో మొక్కలను గురువారం నాటిన అనంతరం ఆయన మాట్లాడారు. అడవులను నరికేయడంతో జీవరాసి మనుగడకు ముప్పు ఏర్పడుతోందన్నారు. గ్రీన్ పోర్టే లక్ష్యంగా ఉద్యమంలా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ప్రతి ఉద్యోగి, కార్మికుడు విధిగా మొక్కలు నాటి, వాటిని సంరక్షించాలన్నారు. ఇప్పటికే 16 వేల మొక్కలు నాటామన్నారు. తాజాగా నాలుగు వేల మొక్కలు నాటామన్నారు. అడ్మిన్ హెడ్ గణేష్‌శర్మ, ఈహెచ్ఎస్ హెడ్ వేణుగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆర్వోలతో వీడియో కాన్ఫరెన్స్

నెల్లూరు(దర్గామిట్ట): ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ హరినారాయణన్ సూచించారు. తన క్యాంప్ కార్యాలయం నుంచి రిటర్నింగ్ అధికారులతో గురువారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ మాట్లాడారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లో ఉన్న నేపథ్యంలో ఎలాంటి ఫిర్యాదులు రాకుండా జాగ్రత్త పడాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న ఓటరు దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలన్నారు. ఈవీఎంలు, పోల్ మేనేజ్‌మెంట్‌పై శిక్షణ కార్యక్రమాలను ప్రారంభించాలని తెలిపారు. డీఆర్వో లవన్న పాల్గొన్నారు.

కమ్మనైన గోరుముద్ద..

ఆరోగ్యంగా ఉంటేనే చదువుల్లో విద్యార్థులు మరింత ఉన్నతంగా రాణించగలరనే మహోన్నత ఆశయంతో జగనన్న గోరుముద్ద పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోంది. అధిక పోషక విలువలుండేలా వారంలో ఆరు రోజుల పాటు రోజుకో మెనూను సమర్థంగా అమలు చేస్తోంది. స్వచ్ఛమైన జలాన్ని అందించేలా పాఠశాలల్లో మినరల్ వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేసి విద్యార్థులకు మంచినీటిని అందజేస్తోంది. ఈ నిర్ణయంతో ప్రభుత్వ పాఠశాలల్లో చేరే విద్యార్థుల సంఖ్య నానాటికీ పెరుగుతోంది.

- పౌష్టికాహారమే లక్ష్యంగా పాఠశాలల్లో అమలు
- పకడ్బందీగా మధ్యాహ్న భోజన పథకం
- రోజుకో మెనూ
- నాలుగేళ్లుగా క్రమం తప్పకుండా..
- సద్వినియోగం చేసుకుంటున్న 1,73,847 మంది విద్యార్థులు

నెల్లూరు (టౌన్): ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పౌష్టికాహారంతో కూడిన మధ్యాహ్న భోజనాన్ని అందిస్తున్నారు. జగనన్న గోరుముద్ద పేరుతో నాలుగేళ్లుగా రోజుకో రకం మెనూ అమలు చేసి తదనుగుణంగా విద్యార్థులకు భోజనం పెడుతున్నారు. వారంలో ఐదు రోజులు కోడిగుడ్లు, మూడు రోజులు చిక్కీలు, మరో మూడు రోజులు రాగిజావను అందిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంటి తరహాలో భోజనాన్ని వడ్డిస్తుండటంతో విద్యార్థులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మధ్యాహ్న భోజనం రుచిగా, శుచిగా ఉందని, ఇలాంటి మెనూను అమలు చేస్తున్న సీఎంకు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

నాడంతా అస్తవ్యస్తం

గత ప్రభుత్వ హయాంలో నాసిరకం బియ్యం, కంది పప్పుతో రోజూ భోజనం చేయలేక విద్యార్థులు నానా అవస్థలు పడేవారు. నిర్వాహకులకు సకాలంలో బిల్లులను చెల్లించకపోవడంతో విద్యార్థులకు అరకొర మెనూనే అమలు చేసేవారు. ఫలితంగా అధిక శాతం మంది పిల్లలు తమ ఇంటి నుంచే క్యారేజీని తెచ్చుకునే పరిస్థితి ఉండేది. అయితే 2019లో సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించాక పరిస్థితి పూర్తిగా మారిపోయింది. జగనన్న గోరుముద్దతో పాటు విద్యాకానుక పేరుతో తొమ్మిది రకాల వస్తువులను విద్యార్థులకు అందజేస్తున్నారు.

మెనూ అమలు ఇలా..

జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు రోజుకో రకంతో కూడిన మెనూను అమలు చేస్తున్నారు. పోషక విలువలతో కూడిన భోజనాన్ని అందించేలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు.




నవలాకులతోటలోని జెడ్పీ హైస్కూల్లో విద్యార్థులకు భోజనాన్ని వడ్డిస్తున్న నిర్వాహకులు

సోమవారం
వేడి పొంగలి, ఉడికించిన గుడ్డు లేదా వెజిటబుల్ పలావ్‌తో పాటు గుడ్డు పులుసు, చిక్కీ.

మంగళవారం
చింతపండు పులిహోర, దొండకాయ చెట్నీ, ఉడికించిన గుడ్డు, రాగిజావ.



బుధవారం
వెజిటబుల్ రైస్, బంగాళదుంప కుర్మా, ఉడికించిన గుడ్డు, చిక్కీ.



గురువారం
సాంబార్ బాత్ లేదా లెమన్ రైస్, టమాటో చెట్నీ, ఉడికించిన గుడ్డు, రాగిజావ.

శుక్రవారం
అన్నం, ఆకుకూర పప్పు, ఉడికించిన గుడ్డు, చిక్కీ.

శనివారం
ఆకుకూర అన్నం, పప్పు చారు, చక్కెర లేదా బెల్లం పొంగలి, రాగిజావ.



భోజనం చేస్తున్న విద్యార్థినులు

జిల్లాలో ఇదీ పరిస్థితి..

జిల్లాలో 2033 ప్రాథమిక, 256 ప్రాథమికోన్నత, 287 ఉన్నత పాఠశాలల్లో 1,73,847 మంది విద్యార్థులు చదువుతున్నారు.

- నెల్లూరు అర్బన్‌లోని 91 పాఠశాలల్లో ఇస్కాన్ సంస్థ.. వెంకటాచలం, మనుబోలు, ముత్తుకూరు మండలాల్లోని 204 పాఠశాలల్లో అక్షయ పాత్ర సంస్థ విద్యార్థులకు భోజనాన్ని అందజేస్తోంది.
- 2288 పాఠశాలల్లో ఏజెన్సీ నిర్వాహకులు భోజనాన్ని తయారు చేస్తున్నారు.
- విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో పాటు ఉపాధ్యాయులు రోజూ తనిఖీ చేస్తున్నారు.

అన్నం చాలా బాగుంది



జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో అందజేస్తున్న మధ్యాహ్న భోజనం చాలా బాగుంటోంది. వారంలో ఐదు రోజుల పాటు గుడ్డు, మూడు రోజులు చిక్కీ, మూడు రోజులు రాగిజావను ఇస్తున్నారు. గతంలో కంటే ఇప్పుడు భోజనం బాగుంది. అడిగినంత అన్నం పెడుతున్నారు. – ఉస్మాన్, తొమ్మిదో తరగతి

రోజూ పాఠశాలలోనే తింటున్నా



జగనన్న గోరుముద్ద ద్వారా అందించే భోజనం రుచిగా ఉంటోంది. ఇంట్లో సైతం రోజుకో రకం తినే పరిస్థితి ఉండేది కాదు. పౌష్టికాహారంతో కూడిన భోజనాన్ని అందిస్తున్నారు. గుడ్డు, రాగిజావ, చిక్కీలు తినడం ద్వారా ఆరోగ్యంగా ఉంటున్నాం. – భవానీ, తొమ్మిదో తరగతి

జగన్ మామయ్యకు కృతజ్ఞతలు



పాఠశాలల్లో పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందజేస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు. రోజూ స్కూల్లోనే భోజనం చేస్తున్నా. చాలా రుచిగా ఉంటోంది. పాఠశాలల్లో పెట్టే భోజనం గతంలో బాగాలేక ఇంటి నుంచి క్యారేజీ తెచ్చుకోవాల్సి వచ్చేది. ఇప్పుడా పరిస్థితి లేదు. – అభిషేక్, తొమ్మిదో తరగతి

వైఎస్సార్‌సీపీని మరోసారి ఆశీర్వదించండి



మాట్లాడుతున్న రాజమోహన్‌రెడ్డి

• మాజీ ఎంపీ మేకపాటి రాజమోహన్‌రెడ్డి

వింజమూరు(ఉదయగిరి): రానున్న ఎన్నికల్లోనూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించి.. జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి సీఎం చేయాలని మాజీ ఎంపీ మేకపాటి రాజమోహన్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఈ మేరకు వింజమూరులో విలేకరులతో గురువారం ఆయన మాట్లాడారు. సంక్షేమ పథకాలు కొనసాగాలన్నా.. పేదల జీవితాల్లో మార్పు రావాలన్నా మరోసారి జగన్‌మోహన్‌రెడ్డికి అవకాశమివ్వాలని కోరారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా, అర్హతే ప్రామాణికంగా పార్టీలకతీతంగా అందరికీ సంక్షేమ పథకాలను అందించిన ఘనత ఆయనకే దక్కుతుందని కొనియాడారు. టీడీపీ, పచ్చ మీడియా చేసే దుష్ప్రచారాలను నమ్మొద్దని కోరారు. పార్టీ ఉదయగిరి నియోజకవర్గ అభ్యర్థిగా పోటీచేయనున్న తన సోదరుడు మేకపాటి రాజగోపాల్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. తొలుత వింజమూరులో ఎంపీటీసీ కొండారెడ్డి తల్లి ఉత్తరక్రియల్లో పాల్గొని ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మేకపాటి రాజగోపాల్‌రెడ్డి, మేకపాటి అభినవ్‌రెడ్డి, జెడ్పీటీసీ గణపం బాలకృష్ణారెడ్డి, పార్టీ మండల కన్వీనర్ రేవునూరు శ్రీనివాసులు రెడ్డి, సర్పంచ్ సుజన, పార్టీ నేతలు కర్నాటి ప్రభాకర్‌రెడ్డి, మలిరెడ్డి విజయ్‌రెడ్డి, జూపల్లి రాజారావు, గోపిరెడ్డి రమణారెడ్డి, సూరం వినోద్, మద్దూరు బాబు తదితరులు పాల్గొన్నారు.

ఎల్లవేళలా అందుబాటులో ఉంటా..

- పుట్టింది.. పెరిగింది ఇక్కడే
- స్వర్ణకారులకు షాపులు కట్టిస్తాం
- బీసీలను చంద్రబాబు వంచించారు
- వైఎస్సార్‌సీపీ నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి విజయసాయిరెడ్డి



ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తున్న విజయసాయిరెడ్డి, చిత్రంలో ఖలీల్ అహ్మద్, చంద్రశేఖర్‌రెడ్డి

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట): తాను పుట్టిందీ.. పెరిగిందీ ఇక్కడేనని.. ఇక్కడి ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని రాజ్యసభ సభ్యుడు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి వేణుంబాక విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. నగరంలోని 47వ డివిజన్లో గల మహాలక్ష్మమ్మ దేవాలయం, కొరడావీధి, గిడ్డంగివీధి, నారాయణరావుపేట, కంసాలివీధి తదితర ప్రాంతాల్లో పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, నెల్లూరు నగర అభ్యర్థి ఖలీల్ అహ్మద్‌తో కలిసి ఎన్నికల ప్రచారాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయసాయిరెడ్డి మాట్లాడారు. ప్రతిపక్షాల ఆరోపణలు అర్థరహితమని, తాను ఎక్కడి నుంచో రాలేదని.. నెల్లూరు బిడ్డనేనని చెప్పారు. ఇక్కడే పుట్టి ఇక్కడే విద్యాభ్యాసం చేశానని తెలిపారు. ఢిల్లీలో పార్లమెంట్.. విశాఖపట్నం.. విజయవాడ ఇలా ఎక్కడికెళ్లినా నెల్లూరు సమస్యల పరిష్కారం కోసమేనని చెప్పారు. ప్రతిపక్ష నేత మాదిరిగా తనకు ఇండోనేసియా, దుబాయ్ తదితర ప్రాంతాల్లో వ్యాపారాల్లేవని పేర్కొన్నారు. నెల్లూరుతో పాటు రాష్ట్రవ్యాప్తంగా నెలకొన్న సమస్యలపై పార్లమెంట్‌లో గళమెత్తుతామన్నారు. గతంలో తమ పార్టీ ఇచ్చిన మాట మేరకు ఈ డివిజన్ పరిధిలోని స్వర్ణకారులకు 500 షాపులను నిర్మిస్తామని వెల్లడించారు. స్వర్ణకారుల సంక్షేమానికి రూ.5691 కోట్లను ప్రభుత్వం ఖర్చు చేసిందని తెలిపారు. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా విశ్వబ్రాహ్మణులకు 53 నామినేటెడ్ పదవులిచ్చిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని కొనియాడారు. డివిజన్లోని విశ్వబ్రాహ్మణులు, ఆర్యవైశ్యులు, బలిజ సామాజికవర్గాలతో పాటు అన్ని బీసీ కులాలు, ముస్లింలకు లబ్ధి చేకూరుతుందని తెలిపారు. డివిజన్లోని 87 శాతం మందికి ఏదో ఒక రూపంలో లబ్ధి చేకూర్చామన్నారు. బూటకపు హామీలతో బీసీలను చంద్రబాబు వంచించారని మండిపడ్డారు. బీసీల జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్ కల్పించామని.. ప్రజా సంక్షేమం కోసం తొమ్మిదేళ్లుగా పార్లమెంట్‌లో తమ పార్టీ పోరాడుతోందని తెలిపారు. విజయసాయిరెడ్డిని ప్రజలు గజమాలతో సత్కరించారు. కార్పొరేటర్లు రామకృష్ణ, వేలూరు మహేష్, కరిముల్లా, ప్రతాప్‌రెడ్డి, ప్రేమ్‌కుమార్, శ్రీకాంత్‌రెడ్డి, వెంకటేశ్వర్లురెడ్డి, నేత కిన్నెర ప్రసాద్ పాల్గొన్నారు.

వీపీఆర్‌కు రాజ్యసభ జగన్ పెట్టిన భిక్ష

కొడవలూరు: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పెట్టిన భిక్షతోనే రాజ్యసభ సభ్యత్వం లభించిందనే విషయాన్ని వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి గుర్తుంచుకోవాలని కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి పేర్కొన్నారు. నార్తురాజుపాలెంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరులతో గురువారం ఆయన మాట్లాడారు. నియోజకవర్గ అభివృద్ధికి రూ.మూడు కోట్లు ఇచ్చానని వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారని, ఆ నిధులు తన ఇంటి నుంచి తెచ్చినవి కావనే విషయాన్ని ఆయన తెలుసుకోవాలని హితవు పలికారు. రాజ్యసభకు ఎంపికైన వ్యక్తికి నియోజకవర్గాల అభివృద్ధికి నిధులు కేటాయించాల్సిన బాధ్యత ఉందని, ఈ నేపథ్యంలో తన అభ్యర్థన మేరకు నిధులను కేటాయించారని చెప్పారు. నియోజకవర్గానికి దాదాపు రూ.15 కోట్ల వరకు నిధులను 17 మంది ఎంపీలు కేటాయించారని తెలిపారు. గతంలో తమ పార్టీలో చేరక ముందు చంద్రబాబును కలిసి రాజ్యసభ సభ్యత్వమిస్తేనే పార్టీలో చేరుతానని చెప్పిన అంశాన్ని గుర్తుచేశారు. పార్టీ కోసం పనిచేస్తే ఆలోచిస్తామని చంద్రబాబు చెప్పడంతో జగన్‌మోహన్‌రెడ్డిని కలిశారన్నారు. ఈ తరుణంలో సీఎం ఎంతో పెద్ద మనస్సు చేసుకొని గౌరవప్రదమైన రాజ్యసభ పదవిని వేమిరెడ్డికి.. ఆయన భార్యకు టీటీడీ సభ్యత్వాన్ని కల్పించారని చెప్పారు. నియోజకవర్గంలో ఎన్ని మండలాలున్నాయో సైతం తెలియని ఆయన.. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశానని చెప్పడమేమిటని ప్రశ్నించారు. ముస్లిం మైనార్టీకి ఎమ్మెల్యే టికెట్ ఇస్తే, ఓర్వలేక పార్టీని వీడటం సిగ్గుచేటని మండిపడ్డారు.

డబ్బు సంచులతో ప్రజలను కొనలేరు

డబ్బు సంచులతో కోవూరు నియోజకవర్గ ప్రజలను కొనలేరనే విషయాన్ని వేమిరెడ్డి గుర్తుంచుకోవాలని ఎమ్మెల్యే హితవు పలికారు. డబ్బున్న ఎంతో మంది తనపై గతంలో పోటీ చేసి ఓటమిపాలైన విషయాన్ని గుర్తుచేశారు. సీఎం కల్పించిన గౌరవాన్ని కాపాడుకోలేకపోయారని విమర్శించారు. అనంతరం ఎమ్మెల్సీ కల్యాణ్ చక్రవర్తి మాట్లాడారు. నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం పరితపించే వ్యక్తి ప్రసన్న అని కొనియాడారు. ఎంపీగా విజయసాయిరెడ్డి.. ఎమ్మెల్యేగా ప్రసన్నకుమార్‌రెడ్డి ఉంటే నియోజకవర్గ అభివృద్ధికి అవధులు ఉండవని చెప్పారు. డీసీఎమ్మెస్ చైర్మన్ వీరి చలపతిరావు, పార్టీ మండల కన్వీనర్ గంధం వెంకటశేషయ్య, సచివాలయాల కన్వీనర్ కొండా శ్రీనివాసులురెడ్డి, జెడ్పీటీసీ సరోజనమ్మ, ఎంపీపీ జ్యోతి, సర్పంచ్ సుప్రియ, నేతలు మోహనకృష్ణ, మాణిక్యరావు, కరిముల్లా పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రసన్నకుమార్‌రెడ్డి

నియమావళిని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

• కలెక్టర్ హరినారాయణన్



నెల్లూరు(దర్గామిట్ట): ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హరినారాయణన్ స్పష్టం చేశారు. ఫిర్యాదులు, కోడ్ ఉల్లంఘన, శిక్షణ, ఎన్నికల నిర్వహణ సంసిద్ధతపై తదితరాలపై ఎన్నికల నోడల్ అధికారులతో కలెక్టరేట్లోని తన చాంబర్‌లో గురువారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించి వలంటీర్లు, ప్రభుత్వోద్యోగులు రాజకీయ పార్టీలతో ప్రచారంలో పాల్గొంటే కఠిన చర్యలు తప్పవని చెప్పారు. నిబంధనలు ఉల్లంఘించిన కొందరిపై రిటర్నింగ్ అధికారులు ఇప్పటికే చర్యలు చేపట్టారని తెలిపారు. సభలు, సమావేశాలు, వాహన ర్యాలీలకు ముందుగానే అనుమతి తీసుకోవాలని రాజకీయ పార్టీలకు సూచించారు. అనుమతి లేకుండా నిర్వహిస్తే తగు చర్యలు చేపట్టడంతో పాటు వాహనాలను సీజ్ చేయాలని ఆదేశించారు. ఎన్నికల విధులకు కేటాయించిన సిబ్బంది శిక్షణ కార్యక్రమాలకు తప్పక హాజరుకావాలని సూచించారు. ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు.. ఓటు హక్కు వినియోగించుకునేలా స్వీప్ కార్యక్రమాల ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని కోరారు. పోస్టల్ బ్యాలెట్‌ను సక్రమంగా వినియోగించుకునేలా శిక్షణ ఇవ్వాలని సూచించారు. డీఆర్వో లవన్న, నోడల్ అధికారి బాపిరెడ్డి, ఏఎస్పీ సౌజన్య, సీఈఓ కన్నమనాయుడు, డిప్యూటీ కలెక్టర్ పద్మావతి, డీపీఓ సుస్మిత, డీఈఓ రామారావు తదితరులు పాల్గొన్నారు.

శేషవాహనంపై ప్రసన్నుడి విహారం



బిట్రగుంట: ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కొండబిట్రగుంట బిలకూట క్షేత్ర బ్రహ్మోత్సవాల్లో భాగంగా ప్రసన్న వెంకటేశ్వరస్వామి ఉభయదేవేరులతో కలిసి శేషవాహనంపై గురువారం వేకువజామున ఊరేగారు. ధ్వజారోహణ అనంతరం శేషవాహనంపై కొలువుదీరారు. భక్తుల గోవింద నామస్మరణలు, కర్పూర నీరాజనాలను ఆస్వాదిస్తూ ఊరేగిన శ్రీవారు భక్తకోటికి దివ్యాశీస్సులను అందించారు.

రామావతారంలో దర్శనం

ప్రసన్న వెంకటేశ్వరస్వామి రామావతారంలో భక్తులకు రాత్రి దర్శనమిచ్చారు. బ్రహ్మోత్సవ కళతో ప్రసన్నంగా ఉన్న స్వామివారు రామావతారంలో హనుమంత వాహనంపై ఆలయ ముఖ మండపంలో కొలువుదీరి అభయప్రదానం చేశారు. ప్రత్యేక పూజలను ఆలయ ప్రధానార్చకుడు వీపూరి సత్యనారాయణాచార్యులు ఆధ్వర్యంలో అర్చక బృందం నిర్వహించారు. భక్తుల కర్పూర నీరాజనాలను అందుకుంటూ అర్ధరాత్రి తర్వాత ఊరేగారు.

నేత్రపర్వంగా పూలంగిసేవ

పూలంగిసేవను నేత్రపర్వంగా నిర్వహించారు. వివిధ రకాల పుష్పాలు, తులసీ మాలలతో అర్చకులు నేత్రపర్వంగా జరిపారు.

బ్రహ్మోత్సవాల్లో నేడు

కొండబిట్రగుంట బ్రహ్మోత్సవాల్లో భాగంగా మోహినీ ఉత్సవాన్ని శుక్రవారం ఉదయం, పూలంగి సేవను సాయంత్రం, గరుడ వాహనసేవను రాత్రి నిర్వహించనున్నామని ఆలయ పాలకమండలి చైర్మన్ శ్రీరామ్ మాల్యాద్రి తెలిపారు.

భక్తిశ్రద్ధలతో ధ్వజారోహణ

నెల్లూరు(బృందావనం): నగరంలో కొలువైన శ్రీదేవీ, భూదేవీ సమేత తల్పగిరి రంగనాథస్వామి దేవస్థాన బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని ధ్వజారోహణను వేడుకగా గురువారం నిర్వహించారు. ఉభయదేవేరులతో సర్వాలంకారశోభితంగా కొలువైన రంగనాథుడు నేత్రపర్వంగా దర్శనమిచ్చారు. స్వామివార్లను ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం నగరోత్సవాన్ని పురవీధుల్లో నిర్వహించారు. ఉభయకర్తలుగా కోలాటి శ్రీనివాసులు తదితరులు వ్యవహరించారు.

శేషవాహనంపై దర్శనం

స్వామివారు శేషవాహనంపై దర్శనమిచ్చారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా సూర్యప్రభ, హంసవాహనంపై రంగనాథుడు శుక్రవారం విహరించనున్నారు. ఈఓ డబ్బుగుంట వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



శేషవాహనంపై రంగడు

జగన్‌కు పట్టం కట్టేందుకు జనం సిద్ధం



మాట్లాడుతున్న రాజ్యసభ సభ్యుడు మస్తాన్‌రావు

• రాజ్యసభ సభ్యుడు బీద మస్తాన్‌రావు

కావలి: 'వైఎస్సార్‌సీపీ మళ్లీ అధికారంలోకి వచ్చేది ఖాయం. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి పట్టం కట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు' అని రాజ్యసభ సభ్యుడు బీద మస్తాన్‌రావు అన్నారు. కావలిలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. వైఎస్సార్‌సీపీ నెల్లూరు ఎంపీ అభ్యర్థి విజయసాయిరెడ్డికి కేంద్రంలోని అన్ని మంత్రిత్వ శాఖలతో మంచి సంబంధాలున్నాయన్నారు. ఆయన పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాలకు ప్రత్యేక మేనిఫెస్టోలు సిద్ధం చేసినట్లు తెలిపారు. కావలి అభివృద్ధికి అద్భుతమైన ప్రణాళికలతో మేనిఫెస్టో రూపొందించినట్లు చెప్పారు. ఇందులో పట్టణంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి బైపాస్, పది ఎకరాల్లో అత్యాధునిక వసతులతో క్రీడా ప్రాంగణం నిర్మాణం, రైల్వేస్టేషన్ ఆధునీకరణ తదితరాలున్నట్లు చెప్పారు. వ్యాపారస్తులకు అనుకూలంగా ఉండేలా కొత్త రైళ్లకు స్టాపింగ్ ఇప్పించడం, ఇంకా అనేక అంశాలకు ప్రాధాన్యమిచ్చినట్లు వివరించారు. ఇప్పటికే రామాయపట్నం పోర్టు, జువ్వలదిన్నె హార్బర్‌లతో కావలికి స్వర్ణయుగం ప్రారంభం కాబోతుందన్నారు. ఎంపీగా విజయసాయిరెడ్డి, కావలి ఎమ్మెల్యేగా రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. వారి సారథ్యంలో ప్రత్యేక మేనిఫెస్టోలోని అంశాలను అమలు చేయనున్నట్లు వివరించారు. సంక్షేమ పథకాల ద్వారా జగన్‌మోహన్‌రెడ్డి జనం గుండెల్లో ఉన్నారన్నారు. పొత్తుల పేరుతో అన్ని పార్టీలు ఏకమయ్యాయని, అయినా వైఎస్సార్‌సీపీ గెలుపును ఆపలేరన్నారు. టీడీపీని నమ్ముకుని జనసేన పూర్తిగా నాశనమైపోయిందన్నారు. ఆ పార్టీకి తక్కువ సీట్లు ఇవ్వడం పవన్ కళ్యాణ్ అభిమానులకు కూడా మింగుడుపడడం లేదన్నారు.

గెలుపే లక్ష్యంగా కృషి చేద్దాం



దొరస్వామికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన విక్రమ్‌రెడ్డి

• ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి

ఆత్మకూరు: రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యంగా అందరం సమష్టిగా కృషి చేద్దామని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి పిలుపునిచ్చారు. పట్టణంలోని క్యాంప్ కార్యాలయంలో ఆయన, జెడ్పీ మాజీ చైర్మన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డితో కలిసి ముఖ్య నాయకులు, వివిధ విభాగాల బాధ్యులతో గురువారం సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ క్లస్టర్ల పరిధిలో జగనన్న సందేశాన్ని గడువులోగా ఇంటింటికీ చేర్చాలన్నారు. ప్రభుత్వం అందజేసిన సంక్షేమ పథకాలను మరోసారి గుర్తు చేయాలన్నారు. పార్టీలో చేరికలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.

మాజీ సర్పంచ్ చేరిక

కరటంపాడు మాజీ సర్పంచ్ దొరస్వామి యాదవ్ తన అనుచరులతో విక్రమ్‌రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. వారికి ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. అందరం కష్టపడి పనిచేసి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుందామన్నారు. కార్యక్రమంలో పార్టీ పట్టణాధ్యక్షుడు అల్లారెడ్డి ఆనంద్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, వైస్ చైర్మన్లు షేక్ సర్దార్, డాక్టర్ కేవీ శ్రావణ్‌కుమార్, ఎంపీపీ కేతా వేణుగోపాల్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్లు డాక్టర్ సీహెచ్ ఆదిశేషయ్య, వి.రాజేంద్ర నాయుడు, సొసైటీ చైర్మన్ సానా వేణుగోపాల్‌రెడ్డి, నాయకులు కొండా వెంకటేశ్వర్లు, నోటి వినయ్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రూరల్ నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయం



వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో ఆదాల, నాయకులు

• నెల్లూరు ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి

నెల్లూరు సిటీ: నెల్లూరు రూరల్ నియోజకవర్గ అభివృద్ధే తన ధ్యేయమని వైఎస్సార్‌సీపీ అభ్యర్థి ఆదాల ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. 23వ డివిజన్‌లోని బాబు జగ్జీవన్‌రామ్ కాలనీకి చెందిన 300 మంది టీడీపీ కార్యకర్తలు వైఎస్సార్‌సీపీలోకి చేరారు. నెల్లూరు మినీబైపాస్ రోడ్డులోని క్యాంప్ కార్యాలయంలో గురువారం సాయంత్రం వారు 23వ డివిజన్ కార్పొరేటర్ ఒరిస్సా శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో చేరారు. షేక్ ఖాదర్‌బాషా, షేక్ మస్తాన్, షేక్ షాహిద్, రియాజ్ బాబు, రాహుల్, అమీర్‌ఖాన్, రోహిత్‌బాబు, సుభాని, సోహైల్, షాహిద్, ముజమిల్, అమన్ మిత్ర బృందం తదితరులకు ఆదాల పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఆ కార్యకర్తలు ఇటీవల రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి సమక్షంలో టీడీపీలో చేరారు. అయితే ఆ పార్టీ మునిగిపోయే నావని తెలుసుకుని వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నారని శ్రీనివాసులురెడ్డి పేర్కొన్నారు. నియోజకవర్గం అభివృద్ధి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమవుతుందని ఆలోచించి తమ పార్టీకి రావడం సంతోషంగా ఉందని ఆదాల అన్నారు. కార్యక్రమంలో విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, క్లస్టర్–2 అధ్యక్షుడు పాతపాటి పుల్లారెడ్డి, డివిజన్ నాయకులు బెల్లంకొండ వెంకయ్య, పామూరు మస్తాన్‌రెడ్డి, వేమిరెడ్డి మల్లికార్జునరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

కండలేరులో 8.530 టీఎంసీలు

రాపూరు: కండలేరు జలాశయంలో గురువారం 8.530 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు జలాశయం ఈఈ విజయకుమార్‌రెడ్డి తెలిపారు. హెడ్‌రెగ్యులేటర్ నుంచి సత్యసాయిగంగకు 500 క్యూసెక్కులు, పిన్నేరువాగుకు 5, మొదటి బ్రాంచ్ కెనాల్‌కు 20, హైలెవల్ కాలువకు 115, లోలెవల్ కాలువకు 10 క్యూసెక్కుల వంతున నీటిని విడుదల చేస్తున్నట్లు పేర్కొన్నారు.

కలువాయి మండల సభ రేపు

కలువాయి: మండల సర్వసభ్య సమావేశం శనివారం ఉదయం 11 గంటలకు స్థానిక కార్యాలయంలో జరుగుతుందని ఎంపీడీఓ ప్రభాకర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తాగునీరు, పారిశుద్ధ్యం, హౌసింగ్, ఉపాధి, ఇరిగేషన్, రహదారులు, భవనాలు, రెవెన్యూ, పంచాయతీరాజ్ శాఖలపై సమీక్ష జరుగుతుందని పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు, అన్ని శాఖల అధికారులు తప్పక హాజరుకావాలని కోరారు.

వివాహం చేయలేదని యువకుడి ఆత్మహత్య

లక్కిరెడ్డిపల్లి: వివాహం చేయలేదని మహేష్ (21) అనే యువకుడు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన లక్కిరెడ్డిపల్లి మండలం బి.ఎర్రగుడి గ్రామం, కాపుపల్లెలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. మహేష్ తనకు వివాహం చేయాలని తల్లిదండ్రులను కోరగా పెద్దవాడు ఉన్నాడు అతడికి అయ్యాక నీకు చేస్తాంలే అని చెప్పారు. దీంతో మనస్తాపానికి గురైన మహేష్ గురువారం తెల్లవారుజామున ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ మేరకు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం లక్కిరెడ్డిపల్లి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

భర్తతో గొడవపడి..

మండలంలోని కస్తూరిరాజుగారిపల్లి కస్పాకు చెందిన వంటేరు లక్ష్మీదేవి (27) అనే వివాహిత గురువారం తెల్లవారుజామున బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. వారి కథనం మేరకు.. భార్యాభర్తలు తరచూ గొడవపడే వారు. గురువారం తెల్లవారుజామున లక్ష్మీదేవి భర్తతో గొడవపడి పల్లెకు సమీపంలోని బావిలో దూకి బలవన్మరణానికి పాల్పడింది. బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై విష్ణువర్ధన్‌రెడ్డి తెలిపారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు. తెలిపారు. ఈ మేరకు భర్తపై కేసు నమోదు చేశామన్నారు.

ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలి

• వైఎస్సార్‌సీపీ ఉదయగిరి అభ్యర్థి రాజగోపాల్‌రెడ్డి



మేకపాటి రాజగోపాల్‌రెడ్డిని సన్మానిస్తున్న నాయకులు, కార్యకర్తలు

వరికుంటపాడు: త్వరలో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ గెలుపు కోసం కార్యకర్తలు, నాయకులు సైనికుల్లా పని చేయాలని ఆ పార్టీ ఉదయగిరి అభ్యర్థి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. వరికుంటపాడు పంచాయతీ పరిధిలోని ఆంధ్రావారిపల్లెలో గురువారం ఆయన నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తనను ఆదరించి గెలిపిస్తే నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. ఈ ప్రాంతానికి మంచి చేయడమే తమ కుటుంబ లక్ష్యమన్నారు. ఇప్పటికే విద్యాపరంగా ఎన్నో కార్యక్రమాలు చేశామన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేద ప్రజల అభ్యున్నతికి ఎన్నో ప్రజా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. సచివాలయ, వలంటీర్ల వ్యవస్థలు దేశానికి ఆదర్శంగా నిలిచాయన్నారు. ఆరోగ్యశ్రీ పథకంలో వైద్య ఖర్చుల పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.25 లక్షలకు పెంచి పేద ప్రజల ఆరోగ్యానికి భరోసా కల్పించారన్నారు. అలాంటి ముఖ్యమంత్రిని వచ్చే ఎన్నికల్లోనూ గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఓటర్లను ప్రలోభ పెట్టి మోసగించేందుకు ప్రతిపక్షాలు తిరుగుతున్నాయని, వారి మాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు. కార్యక్రమంలో నాయకులు ఎ.లక్ష్మీరెడ్డి, జి.కొండారెడ్డి, కె.నారపరెడ్డి, ఎ.తేజారెడ్డి, ఎ.రామసుబ్బారెడ్డి, ఎంవీ సుబ్బారెడ్డి, కె.వెంకటేశ్వరరెడ్డి, శ్రీనివాసులురెడ్డి, కృష్ణారెడ్డి, రవికుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్ ధరలు



బ్రాయిలర్ (లైవ్) : 108
లేయర్ (లైవ్) : 73
బ్రాయిలర్ చికెన్ : 200
బ్రాయిలర్ స్కిన్‌లెస్ : 220
లేయర్ చికెన్ : 125

నిమ్మ ధరలు (కిలో)



పెద్దవి : రూ.75
సన్నవి : రూ.70
పండ్లు : రూ.25

ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి
ప్రాంతీయ కార్యాలయం, ఫ్లాట్ నెం. 1, ప్రశాంతినగర్, పొదలకూర్‌రోడ్, నెల్లూరుక్లబ్ దగ్గర, నెల్లూరు–524003. ఫోన్ నెం:0861–2329730

పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ వాయిదా ప్రకటన
ప్రజలకు విజ్ఞప్తి

మెస్సర్స్ శ్రీ వర్దూరు భాస్కరయ్య వారు శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, పొదలకూరు మండలం, పొదలకూరు గ్రామం సర్వే నెం. 707 వద్ద 2.574 హెక్టార్ల లీజ్ స్థలములో క్వార్ట్జ్ మైనింగ్ ప్రతిపాదనలకు సంబంధించి తేది.22.03.2024 ఉదయం 10:00 గంటలకు ప్రతిపాదింపబడిన పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ వాయిదా వేయడమైనది.

ప్రదేశం : నెల్లూరు
తేది : 21.03.2024

సం/- ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్
ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయం, నెల్లూరు.

ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి
ప్రాంతీయ కార్యాలయం, ఫ్లాట్ నెం. 1, ప్రశాంతినగర్, పొదలకూర్‌రోడ్, నెల్లూరుక్లబ్ దగ్గర, నెల్లూరు–524003. ఫోన్ నెం:0861–2329730

పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ వాయిదా ప్రకటన
ప్రజలకు విజ్ఞప్తి

మెస్సర్స్ స్టార్ మినరల్స్ వారు శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా, సైదాపురం మండలం, జోగిపల్లి గ్రామం సర్వే నెం11-A &11-B వద్ద 7.838 హెక్టార్ల లీజ్ స్థలములో మైకా, క్వార్ట్జ్ మరియు ఫెల్డ్‌స్పార్ మైనింగ్ ప్రతిపాదనలకు సంబంధించి తేది.22.03.2024 ఉదయం 11:00 గంటలకు ప్రతిపాదింపబడిన పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ వాయిదా వేయడమైనది.

ప్రదేశం : నెల్లూరు
తేది : 21.03.2024

సం/- ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్
ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయం, నెల్లూరు.

నిందితులంతా పాత నేరస్తులే..

• సెల్‌ఫోన్ దుకాణంలో చోరీ కేసును ఛేదించిన పోలీసులు
• ఇద్దరి కోసం ముమ్మర గాలింపు



వివరాలు వెల్లడిస్తున్న కావలి డీఎస్పీ వెంకటరమణ

కావలి: పట్టణంలోని తుమ్మలపెంట రోడ్డులో సెల్‌ఫోన్ దుకాణంలో జరిగిన చోరీ కేసును ఒకటో పట్టణ పోలీసులు ఛేదించారు. గురువారం కావలిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ ఎం.వెంకటరమణ వివరాలు వెల్లడించారు. పట్టణంలోని సెల్‌ఫోన్ దుకాణంలో ఈనెల 17వ తేదీ తెల్లవారుజామున గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. షట్టర్ తాళాలు పగుల గొట్టి సుమారు రూ.2 లక్షల విలువైన 17 సెల్‌ఫోన్లు, రెండు బ్లూటూత్ స్పీకర్‌లు, ఒక సెక్యూరిటీ కెమెరాను చోరీ చేశారు. అనంతరం మరో రెండు దుకాణాల్లో చోరీకి విఫలయత్నం చేసి బొలెరో వాహనంలో పారిపోయారు. దొంగతనం జరిగిన విషయాన్ని గుర్తించిన సెల్‌ఫోన్ షాప్ యజమాని కావలి ఒకటో పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్పీ డాక్టర్ తిరుమలేశ్వరరెడ్డి ఆదేశాల మేరకు డీఎస్పీ ఆధ్వర్యంలో దర్యాప్తు చేపట్టారు. సీసీ టీవీ ఫుటేజ్‌ను పరిశీలించారు. నాయుడుపేట ప్రాంతంలో చోరీలకు పాల్పడుతున్న పాతనేరస్తుల ముఠా పనిగా బయటపడింది. సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా నిందితుల కదలికలపై నిఘా ఉంచారు. పక్కా సమాచారంతో చిల్లకూరు మండలం తిమ్మనగర్‌పాళేనికి చెందిన యనమల సూర్యతేజ, కోట మండలం రాఘవాపురం గ్రామానికి చెందిన చిట్టేటి వినయ్‌కుమార్, గూడూరు గాంధీనగర్‌కు చెందిన నాగేండ్ల శ్రీహరిని అదుపులోకి తీసుకున్నారు. సెల్‌ఫోన్లతోపాటు బొలెరో వాహనం, ఇంకా నాయుడుపేటలో చోరీ చేసిన 15 లీటర్ల వంటనూనె క్యాన్లు మూడు, కేజీ వంట నూనె ప్యాకెట్లు 32 స్వాధీనం చేసుకున్నారు. పరారీలో ఉన్న నాగరాజు, మీర్జావలీ అనే మరో ఇద్దరు ముద్దాయిల కోసం గాలింపు చేపట్టారు. కార్యక్రమంలో కావలి ఒకటో పట్టణ సీఐ రాజేష్, సిబ్బంది పాల్గొన్నారు.

సరిహద్దు జిల్లాల చెక్‌పోస్ట్ ఏర్పాటు



వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు

సైదాపురం: మండల కేంద్రం సమీపంలోని కైవల్యానది రోడ్డు వద్ద సరిహద్దు జిల్లాల చెక్‌పోస్ట్ ఏర్పాటు చేసినట్లు ఎస్సై డీఎస్ విజయ్‌కుమార్ తెలిపారు. గురువారం చెక్‌పోస్ట్‌ను ప్రారంభించారు. పలు వాహనాలను తనిఖీ చేశారు. ఎస్సై మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ప్రజలు సహకరించాలని కోరారు.

కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) | సిండికేట్ Syndicate

స్పెషలైజ్డ్ ఎ.ఆర్.ఎమ్. బ్రాంచ్
2వ అంతస్తు, కెనరా బ్యాంక్ బిల్డింగ్, 7 రోడ్స్, కడప. ✆ 7901626759

స్థిరాస్తులు అమ్మకానికి వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.

సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన కెనరా బ్యాంక్, స్పెషలైజ్డ్ ఎ.ఆర్.ఎమ్. బ్రాంచ్, కడప వారికి ఋణగ్రహీత(లు): మెస్సర్స్ ద్యూరోలైట్ పాలిమర్స్, ప్రొప్రైయిటర్: శ్రీమతి కానులంటి జ్యోత్స్న, భర్త: పి వి సురేంద్ర బాబు, ఫ్లాట్ నెం. 302, పివిఆర్ ఎస్టేట్స్, 1వ మెయిన్ రోడ్డు, ఎస్‌బిహెచ్ బ్యాంక్ దగ్గర, నెల్లూరు–524002 మరియు హామీదారు: శ్రీ పొనం వెంకట సురేంద్ర బాబు, తండ్రి: వేణు, ఫ్లాట్ నెం. 101, పొదని ట్రైడెంట్ అపార్ట్‌మెంట్, కింగ్స్ కోర్టు దగ్గర, అమిగోస్ ఫుడ్ కోర్టు దగ్గర, మాగుంట లే-అవుట్, నెల్లూరు–524004 వారు చెల్లించవలసిన బకాయి రూ.91,07,506.37 + తేది 01.03.2024 నుండి వర్తించు వడ్డీ మరియు ఖర్చులను కలిపి మొత్తమును రాబట్టుకొనుటకు కెనరా బ్యాంక్ అధీకృత అధికారిచే నిర్మాణాత్మక/భౌతిక స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/ఛార్జ్‌చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను తేది 04.05.2024న "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన విక్రయించబడునని ప్రజానీకానికి మరియు ముఖ్యంగా పైన తెలిపిన ఋణగ్రహీత(లు) & హామీదారులకు తెలియజేయడమైనది.

ఇ-వేలం తేది: 04-05-2024, ఉ॥ 10.30 గం.ల నుండి ఉ॥ 11.30 గం.ల వరకు
(అమ్మకం ముగిసేవరకు ప్రతి 5 నిమిషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో)

రిజర్వు ధరలో 10% ధరావత్తును ఆర్.టి.జి.ఎస్/నెఫ్ట్/ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా కెనరా బ్యాంక్, స్పెషలైజ్డ్ ఎ.ఆర్.ఎమ్. బ్రాంచ్, కడప వారి ఖాతా నెం.209272434, ఐ.ఎఫ్.ఎస్.సి కోడ్: CNRB0007294 కు తేది: 02.05.2024, సా॥ 4.00 గం.ల లోపుగా చెల్లించవలెను.

బ్యాంకు వారి పరిజ్ఞానం మేరకు తాకట్టు రుణభారాలు లేని స్థిరాస్తుల వివరములు:

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, గూడూరు రిజిస్ట్రేషన్ జిల్లా, ఇందుకూరుపేట మండలం, ఇందుకూరుపేట విలే–2, కొత్తూరు పంచాయతీ మరియు గ్రామం, పట్టా నెం.213, సర్వే నెం.41–బి–4 నందు ఎ.0.36 సెంట్లు మరియు సర్వే నెం.1208–1 నందు ఎ.3.08 సెంట్లలో ఎ.0.03 సెంట్లు కలిపి మొత్తం విస్తీర్ణం ఎ.0.39 సెంట్లు లేదా 1887.60 చ॥గ॥ల స్థలం మరియు అందులోని ఏసిసి రూఫ్ బిల్డింగ్స్. హద్దులు: తూర్పు: రొయ్యల, దక్షిణం: వాకాటి వరంధామయ్య యొక్క భూమి, పడమర: రాజ బాట, ఉత్తరం: వ్యవసాయ కాలువ. ఈ హద్దులులో, అన్ని ఈజ్‌మెంటరీ హక్కులతో ఎ.0.39 సెంట్లు లేదా 1887.6 చ॥గ॥ల స్థలం మరియు అందులోని ఏసిసి రూఫ్ బిల్డింగ్స్.

రిజర్వు ధర: రూ. 29.31 లక్షలు | ధరావత్తు సొమ్ము: రూ. 2.93 లక్షలు

అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ www.canarabank.com లో ఏర్పాటు చేసిన "ఇ-వేలం" లింక్‌ను రిఫర్ చేయండి లేదా కెనరా బ్యాంక్, కడప స్పెషలైజ్డ్ ఎ.ఆర్.ఎమ్ బ్రాంచ్, అధీకృత అధికారి గారిని ఆఫీసు పనివేళలలో సంప్రదించగలరు. ఫోన్: 7901626759. ఇ-వేలం విధానం కొరకు సర్వీసు ప్రొవైడర్‌ను సంప్రదించండి: మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, వెబ్‌పోర్టల్ https://www.bankeauctions.com శ్రీ పి. ధరణీకృష్ణ, మొబైల్: 9948182222.

తేది: 20.03.2024, ప్రదేశం: కడప | సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

విజయసాయిరెడ్డిని కలిసిన ప్రజాప్రతినిధులు



విజయసాయిరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డితో ఉలవపాడు ప్రజాప్రతినిధులు

ఉలవపాడు: వైఎస్సార్‌సీపీ నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి వేణంబాక విజయసాయిరెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షుడు పర్వతరెడ్డి చంద్రశేఖరరెడ్డిని ఉలవపాడు మండల ప్రజాప్రతినిధులు గురువారం నెల్లూరులో మర్యాదపూర్వకంగా కలిశారు. వచ్చే ఎన్నికల్లో పార్టీ గెలుపునకు పూర్తిస్థాయిలో పనిచేస్తామని తెలిపారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎంను చేసేందుకు తమవంతు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ వాయల మస్తానమ్మ, జెడ్పీటీసీ సభ్యురాలు చేవూరి అరుణ, వైస్ ఎంపీపీలు దాసరి రమణయ్య, సయ్యద్ ఫజుల్, ఎంపీటీసీలు సన్నెబోయిన మాధవరావు, రాధామాధవి, ఫైజున్నీసా, గొల్లమూరి శ్రీహరి, ఉలవపాడు సర్పంచ్ నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్

EDUCATION
■ Direct Final Year: 10th/Inter, BA, B.Com, B.Sc, BBA, BCA, BLIS, MA, M.Com, MSC, MCA, MBA, MLIS Dip, B.Tech, M.Tech, M.Phil, Ph.D., BNYS, BPT. ✆ 9030030125 [T-2763]

■ Regular/DistanceAdmissions. B.Tech, M.Tech, Dip, BA, B.Com, B.Sc, BBA, BCA, BLis, MA, M.Com, M.Sc, MBA, MCA, Ph.D, M.Phil, Nursing, BPT, Paramedical, Ag.B.Sc, 10th and 12th APOSS. Maruthi Academy, Nlr:9032030145/147. [NA-11028]

DIRECT FINAL YEAR
■ Last Chance: 10th, Inter, Direct Degree (Disc), BA, B.Com, B.Sc, BBA, BCA, BMLT, DMLT, B.Tech, Diploma, MA, M.Com, M.Sc, MBA, MCA Regular/lateral entry.9381287629 [T-4983]

REAL ESTATE
■ ప్రాపర్టీస్ అమ్మదలచిన లేదా కొనదలచిన వారు క్రింది నెంబర్లకు సంప్రదించగలరు. 90140 03006, 80966 95449. [NA-2868]

FLAT FOR SALE
■ నెల్లూరు వేదాయపాలెం శ్రీ గౌరంగ అపార్ట్‌మెంట్‌లో 1250, 1400 sft, 2 BHK ఫ్లాట్లు అన్ని వసతులతో కూడి గృహప్రవేశానికి సిద్ధంగా అమ్మకానికి కలవు. ఫోన్: 98491 91235 [V-2447]

■ నెల్లూరు టౌన్ చిల్డ్రన్స్‌పార్క్ జగదీష్‌నగర్ నాలుగో వీధి లగ్జరీ న్యూ అపార్ట్‌మెంట్ నందు 3350 చ॥అ॥ ఈస్ట్‌ఫేస్ ఫ్లాటు అమ్మకానికి కలదు. సెల్: 95734 75039, 94406 15433. [N-1238134]

HOUSE FOR SALE
■ మైపాడు గేట్ సెంటర్ దగ్గరలో 14 అం॥ స్థలంలో 3 బెడ్‌రూమ్ డూప్లెక్స్ న్యూ హౌసెస్ 12 గేటెడ్ కమ్యూనిటీతో అమ్మబడును. 2 పార్కింగ్స్, లిఫ్ట్, జిమ్, స్విమ్మింగ్‌పూల్ కలవు. రేటు : 1.09Cr. సెల్ : 83093 04379. [NA-23255]

PLOT FOR SALE
■ Open Plots, Best Investment & Good Returns, dhanalakshmipuram, Rajupalem, Gudur, (NUDA), DTCP & Panchayati approved, Plots also available. 88856 83888. [NA-23254]

■ నెల్లూరుకి దగ్గరలో, అమంచర్ల మెయిన్‌రోడ్ లో నుడాఅప్రూవల్‌ప్లాట్స్ కలవు.అం.52వేలు. బ్యాంక్ లోన్ సౌకర్యం, స్పాట్ రిజిస్ట్రేషన్, పూర్తి డెవలప్‌మెంట్, వాయిదా పద్ధతి కలదు. 99088 36056. [NA-23260]

SERVICES
■ లీగల్ & డిటెక్టివ్ (ప్రై): సివిల్, క్రిమినల్, ఫ్యామిలీ, ప్రాపర్టీ, డివోర్స్, హై కోర్ట్, సుప్రీమ్ కోర్ట్ పెండింగ్ కేసులు Fast సెటిల్‌మెంట్ మరియు వెరిఫికేషన్ కొరకు అడ్వకేట్ AS రెడ్డి: 9676094111. [H-804912]

GOLD FINANCE
■ బంగారం బ్యాంకులలో ఇతర సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొనబడును. (స్పాట్ క్యాష్) ✆ 945 945 3338 [G-824380]

TAILORING
■ మీకు టైలరింగ్ వచ్చా! మీ ఇంటి వద్దే ! మిషన్ కళ్లి వుంటే నెలకు 12-23 వేల వరకు సంపాదన. మా ఫ్యాక్టరీలో నైటీలు, నైట్ డ్రస్సులు కుట్టవలెను. హోల్‌సేల్‌గా అమ్ముకోవచ్చును. 94406 40514. [NA-23238]

TOURS & TRAVELS
■ అయోధ్య, కాశీ, నైమిశారణ్యం రైలుయాత్ర. 5.8.24 తేది. 6రోజులు. 10999/-. రామేశ్వరం. నవగ్రహ ఆలయాలు 8.4.24 తేది. 6రోజులు. 9999/-. కె.వాసు. నెల్లూరు. 94913 40504. [NA-23209]

WANTED
■ Required- Marketing Person (Experienced/ Fresh) for well established manufacturing company of Agriculture Products at (Andhra Pradesh), ✆ 9145432630. [T-2771]

■ Need Marketing Executive. Location: Nellore and Guduru. Qualification : +2 and above. M/F. Age Limit : 18 years to 26 years. Contact : 63019 11854. [NA-11034]

■ Wanted Female Telecallers & Admin Full time. Location : Nellore. Qualification : Inter / Degree. Further Details Contact : 96669 87978, 70321 19838. [NA-23257]

■ Wanted Male Marketing Vice Principals Age Limit 25 to 45 Years, Female Telecallers and Hostel Incharges Age Limit 21 to 45 Years. Qualification Any Degree, Salary: Negotiable. Location: Nellore. Contact: 92487 33309 [G-5166]

■ సెక్యూరిటీ గార్డ్స్ / ASO లు 10th చదివిన వారు నెల్లూరు టౌను/ డేవీస్‌పేట కి కావలెను. 10000/12000. వివరాలకు సంప్రదించండి. సెల్ : 90102 14397. [NA-11033]

■ ప్రముఖ కంపెనీలో పార్ట్‌టైమ్ మాన్యువల్ రైటింగ్ వర్క్ చేయుటకు స్త్రీ /పురుషులు కావలెను. వీక్లి పేమెంట్స్ Rs. 3500/- ✆ 9502615217, 9059663584 [G-8577]

■ సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. 12 గం॥ డ్యూటీ. 45 సం॥ లోపు వయస్సు ఉండాలి. మగవారు మాత్రమే. 72880 04477, 72880 04466. [NA-11671]

■ నెల్లూరులోని స్పోర్ట్స్‌వేర్‌లో పని చేయుటకు టైలర్లు కావలెను. ఆసక్తి కల వారికి టైలరింగ్ నందు శిక్షణ ఇచ్చి ఉద్యోగం ఇవ్వబడును. జీతం: 10నుండి 15వేలు. సెల్ : 98481 51639. [NA-543]

■ ప్రముఖ 2 వీలర్ బైక్ షోరూం నందు పని చేయుటకు అనుభవము కలిగిన సర్వీస్ అడ్వైజర్స్ కం కంప్యూటర్ ఆపరేటర్స్, సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. బయోడేటాతో సంప్ర: 70135 69269. [NA-543]

■ ముత్తుకూరు పరిసర ప్రాంతాలలో పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ వెంటనే కావలెను. (8 hrs & 12 hrs డ్యూటీ). జీతం + PF, ESI కలదు. సెల్ : 82976 75977. [NA-23256]

■ MS Naidu Auto Finance నందు పని చేయుటకు Online Work అనుభవం కలిగిన వ్యక్తులు కావలెను. వివరాలకు సంప్రదించండి. సెల్ : 99598 29998, 88855 57997 [NA-6313]

■ శ్రీ మ్యారేజ్ కన్సల్టెన్సీ నందు పనిచేయుటకు లేడీ రిసెప్షనిస్ట్ కావలెను. అడ్రస్: కొండాయపాళెం గేట్ ఎదురువీధి, నెల్లూరు. సంప్రదించండి: 94405 67277, 88855 67277, 89850 48177. [NA-6306]

■ నెల్లూరులోని ప్రముఖ బంగారంకు సంబంధించిన సంస్థలో పని చేయుటకు సేల్స్‌ఆఫీసర్, గోల్డ్ అప్రైజర్, లేడి టెలికాలర్స్ కావలెను. సెల్: 91500 61325, 91500 11538. [NA-6311]

■ సప్లయర్స్,పార్శిల్ ప్యాకింగ్ వర్కర్స్, దోశ, ఇడ్లీ మాస్టర్స్ కావలెను. అనుభవము బట్టి జీతం. శ్రీదుర్గా హోటల్, స్టోన్‌హౌస్‌పేట, నెల్లూరు. సంప్రదించండి: 95507 10248, 95437 58005. [NA-5329]

■ VJAలో ప్రముఖ MON-AMI కంపెనీలో 30 సం. లోపు గల మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, ఫీల్డ్ స్టాఫ్, ప్రమోటర్స్ M/F 15 మంది కావలెను. Q:10th+ Sal: 12-18K. ఉచిత వసతి. ✆ 98480 56575 [B-1242202]

■ ప్రముఖ కంపెనీలో వర్క్ ఫ్రమ్ హోం స్త్రీ/పు కావలెను. జీతం : 15–25 వేలు. మీ పేరు, అడ్రస్ కాల్ / వాట్సప్ చేయగలరు. సంప్ర. 95027 12418, 90306 12463. [M-1233892]

■ కన్సల్టెన్సీ కాదు VIP ఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి స్త్రీలు / పురుషులు ఆయా, నర్సులు, వంటచేయువారు, RMP & డ్రైవర్స్ కావలెను. జీ: 15000 – 40000, ఫ్రీ రూమ్ + భోజనం. HYD. ఫోన్: 7993583999. [HA-1390]

■ హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి + భోజనం జీ. 18k. ఫోన్. 9640258899 / 9640468899 [HA-1389]

■ Maruthi Educational Academy నందు పని చేయుటకు Councellers & టెలికాలర్స్ మరియు మండలాల వారీగా PRO కావలెను. Chakali Street, VRC Center, Nellore. Contact : 93471 17549. [NA-11027]

■ ఫైనాన్స్ కంపెనీలో నెల్లూరు, రాజుపాలెం, ఇందుకూరుపేట, కావలి, కోవూరు, సూళ్లూరుపేట, గూడూరులలో పనిచేయుటకు కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్ / సీసింగ్ & నెల్లూరు టౌన్ లో లేడీ టెలి కాలర్స్ కావలెను. 9392915947 / 9392915944 [HA-1379]

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రతి రోజు క్లాసిఫైడ్స్ సాయంత్రం 3 గంటల వరకు మాత్రమే తీసుకొనబడును.
ఆ పైన పంపిన ప్రకటనలు ప్రచురించబడవు.